# వినాయకుడి సంబరం

ఎక్కడైతే చెట్టుందో ఆ పట్నంలో అక్కడల్లా నీడ, ఎక్కడైతే నీడ వుందో ఆ పట్నంలో అక్కడల్లా నిలువ నీడలేని, బిచ్చగాండ్లు; బిచ్చకత్తెలు. లక్షాధికార్లైనా తమ తమ సిమెంటు భవనాలు ఏ భూకంపానికో, ఏ తుపాను విసురుకో పడిపోతాయి అనే భయం కలవాళ్లై యుండవచ్చుగాని, ఆ బిచ్చగాండ్లకు బిచ్చకత్తెలకు ఎప్పుడూ ఏ భయమూ లేదు. చెట్లను పాతిన వాళ్లు కారు వారు. చెట్లకు నీళ్లుపోసి పెంచిన వాళ్లూ కారు. ఆ చెట్లకూ ఆ బిచ్చగాండ్లకూ బిచ్చకత్తెలకూ అవినాభావ సంబంధం ఎలా ఏర్పడిందో? అడక్కుండా పువ్వులు పడేస్తాయి. అపేక్షించకుండా మలయమారుతాన్ని వీస్తాయి కాని ఆ బిచ్చగాండ్లకూ బిచ్చకత్తెలకూ ఎంతమాత్రం ఆకలి తీర్చే చెట్లు కావవి. అవి అన్నీ దరిసెన చెట్లు. పువ్వులతి మెత్తన, నీడ లతిదట్టము! కాని కాపు కడుపు నిండించేటంత మాత్రమున్నా కాదు. ఆ కారణంగా అక్కడ కూర్చుని సమావేశమయ్యే బిచ్చగాండ్లు బిచ్చకత్తెలు తమ పొయ్యి మంటలకుగాను ఆ చెట్ల యొక్క ఎండు పుల్లల్ని కట్టెపుల్లలుగా ఉపయోగించుకుంటూ, అవసరం వెంబడి ఆకులు ఇత్యాదుల్ని కూడ ఏరికొంటూ చెట్లకుపకారం చేసే బదులు అపకారమే చేస్తూ వుంటారు. అయితే ఏ చేటూ చిగురుపట్టే అంతో ఇంతో ఎదుగు చూపించేవిగాని, ఆ చెట్లు ఈడు రోగోడా మని తమన్ని ఆశ్రయించుకున్న బిచ్చగాండ్లలా బిచ్చకత్తెలా కనిపించవు. అవి అందానికి ఆనందానికి అనువైన చెట్లు. ఊరి మధ్యన ఉన్నాయి అంటే నాగరీకులకు చాలా చనువైన చెట్లు అనిపించే చెప్పక్కర లేదు.

మొన్నాడు వినాయక చవితి పండుగ అనగా, ఈ రోజున ఒక ఏడాది ఏం జరిగిందీ అంటే, ఒక బిచ్చగాడు కాళ్లు కళ్లు లేనివాడు ఆలా ఆ చెట్లలో ఒక చెట్టున సాయంకాలమునకు జేర్లాబడిపోయాడు కళ్లు లోతుగా పోయాయో అసలున్నాయో లేదో కనిపెట్టడానికి ఆస్కారం లేని పెద్ద మొగం వాడిది. కాళ్లు కొంకర్లు పోయి, అప్పటికప్పుడే, పై బడ్డ ఆ చెట్ల వ్రేళ్లలా మెలికలు తిరిగిపోతున్నాయి. ఆ వేళప్పుడు ఒరిగే సూర్యుని ఒఱపైన ఎఱుపు కాంతి తన ఎదుటి రొమ్ములమీద ఎఱ్ఱని పటాచట పయటమీద పడి, యినుమడింపగా, రంగు శృంగం కాపరుచుకుంటూ వయ్యారంగా నడిచే ఒకానొక ఎలనాగ భిక్షుకురాలే ఆమెను, మట్టెలచప్పుడు చేసుకుంటూ ఆ కబోదును దరిసింది. "ఓలమ్మీ! ఓశేవు! బుల్లీ!" అని కూకేశాడు కబోదు. "ఓరి నివ్వెంకా ఇక్కణ్ణే వున్నావంట్రా? అందఱూ మనవాళ్లు ఆరి ఆరి స్థానాలు ఆక్రమించుకుని వినాయకుడి గుడివీధిని కూకుండిపోయారు, అప్పుడే ఈ పొద్దే! రేపు వినాయకుడి చవితంట! ఓరి! నివ్వెంకా ఇక్కణ్ణే వున్నావంట్రా?" అంటూ ఆ గుడ్డి కుంటివాణ్ణి ఆ కామిరె కులుక్కుంటూ చేరి కుశలప్రశ్న వేసింది. "అమ్మీ! ఆదాకా నెగిసి వచ్చే ఓపికగాని ప్రాపకంగాని నాకు లేదు. బుల్లీ! రేపు వినాయకుడి చవితి అయితే మనకు వొరిగేది ఏమిటి? మన ముఖాన్ని ఎవళ్ళు వడేసినా రాగిడబ్బే, తప్పితే రవిన్ని బియ్యం! సట్టుకేసి ఉండ్రాళ్లూ ఇళ్లల్లో నే వండుకు తినేరు భాగ్యవంతులంతాను. నీదాకాను నాదాకాను రావు!—"బియ్యముంటే నే వొండి పెడతా మాంవా!"—"ఏమిటె అన్నమా?"— "కాదు ఉండ్రాళ్లు మాంవా!—"రేపో మాపో?"—"రేపు! ఈమాపు లెవళ్లూ ఉండ్రాళ్లు వండుకోరు. తెల్లారిగాని వినాయకుడి సంబరం లేదు."— "వినాయకుడి పొట్ట పెద్ద పొట్ట బుల్లీ! సిన్నప్పుడెప్పుడో కళ్లున్నప్పుడు సూచినగాపకం!" — "అంత పొట్టా ఎప్పుడూ ఎత్తుగా నెగిసి వుంటుందే గాని ఒకప్పుడూ లోతుకుపోదు. అదీ ఆ దేవుని సిత్రం!"—"ఆకలిలేని దేవుడులా గున్నాడు. ఆణ్ణి అయి అయినా పుట్టాను గాను నేను?"—"ఓరి! కోరక కోరక వినాయకుడి రూపమే కోరావు?"—ఆ దేవుడి ముకూ పెద్దదే! బారెడు సొండు గుంతేని ఆణ్ణోజుల్లోనా బారతో కొలిస్తే!— "ఇప్పటికే అంత పొడుగే వుంది అదీ!" మఱి విడ్డూరం! అంత ముక్కున్నా నాటికీ నేటికీ జిఱ్ఱున చీది ఎఱుగడు!"— "అసలు ఏనుగుతుండము ఏనుగు మొండెము పెట్టి పుట్టిన అవతారమూరి! ఆ పొట్టలో కూకుంటే మఱి మనకు ఆకలే వుండదు బుల్లీ! ఆడి ముక్కొట్టుకు మనం గాలి పీలిస్తే ఎన్నెళ్లకూ చావం బుల్లీ!"— "ఓ రేవు! నీతో కబుర్లు సెబుతూ ఇక్కడ కూకుంటే అక్కడ నా కెవ్వడో కొక్కొట్టి పొగుకుంటాడు. సందలవుతోంది. ఏమిటి నీ వ్యాపారం సెప్పు! ఇక్కడిల్లా సస్తానంటావా? ఆలా ఆ వినాయకుడి గుడివీధికి వస్తానంటావా?"—"రాను బుల్లీ! రాలేను బుల్లీ! ఇవిగో! ఈ సోలడు బియ్యం పట్టుకెళ్లి నాకు ఈరేత్రికంత గంజి కాసి పట్టుకొచ్చి పొయ్యి. ఈలా ఈ సెట్టుమొదట అంటిపెట్టుకు నిదరోతా! ఇనాయకుడు నాదగ్గఱకు రావాలిగాని నేను ఇనాయకుడి దగ్గఱకు పోలేను."—"నీదగ్గఱకు రావడమంటే నీవు మహా తపస్వాలివి అవితే వస్తాడు. లేకుంటే మహాదాతవైతే వస్తాడు. రెండూ కాని కబోదుబిచ్చగాడివైనప్పుడు నిన్ను చేరేవాడెవడ్రా? కాళ్ళు సరిగ్గా సాచుకో పూతొంగోలేవుగాని ఇనాయకుడు నీదగ్గఱకు వస్తాడు? ఈ మాపటికి గంజి నేనే కాచుకోవడం లేదు. నీకూడా ఎక్కడ కాచగలను? నీబియ్యం నీ గోసినే వుంచుకో! సెట్టుమధ్య సీకటికి నీ కంటి సూపుకే లేదా కనిపెట్టేవాడు ముక్కోటి దేవతల్లోనూ లేరు. ముప్పైకోటి ప్రజల్లోనూ లేరు. వెళ్లొస్తా! నీవు వస్తానవేమో నీ సాటున నేనూ అడుక్కోవచ్చు ఆ దేవాలయపు వీధిని అని అనుకున్నాను! నీ కీ పూట గంజి కాసిపోసి, నిన్నెత్తుకెళ్లినా వచ్చేట్టు లేవు. పెద్దసతుకులు కొత్తగా నేర్చేవు. ఇనాయకుడే నీదగ్గఱకు రేపు రావాలంటున్నావు! పంపిస్తా! కాసుకుండు!" అని ఎటకారంగా హేళనగా వక్కిరించి తిప్పుకుంటూ చక్కాపోయింది ఆ తిరిపికత్తె! ఆమె యుక్క


శ్రీ కవికొండల వెంకటరావు

మాటనే వినగలాడు గాని ఆమె తన వనకా ముందూ కొపరిచిన వయసూ వొయ్యారం ఆ కబోదు కొనలేదు. "వినాయకుడు ఈ పాళంగా నాకు ప్రత్యక్షమై రెండు కళ్ళూ రెండు కాళ్లూ ప్రసాదిస్తే లంజా! నిన్నల్లా పోనిస్తానే ఈ సీకటిరేత్రి!" అని లేని వోపిక తెచ్చుకుని, గొంతుక హెచ్చించి, ఒక్క కేకేసి, లోని అక్కర వొక్కటీ తీరకుండానే ఆ భాద్రపద శుద్ధ తదియనాటి రాత్రి కొత్త వెన్నెల మసకమసకలో నాను మొదట జేర్లబడి చిత్త మీశ్వరుడికి ఒప్పజెప్పి నిద్రపోయాడు ఆ కబోదు గాడిదకొడుకు.—దాన్ని "లంజా" అని తిట్టినవాడు "గాడిదకొడుకు" కెందుకు గాడు?—"ఆరాత్రి వొక్కటే రాత్రి ఆ చెట్లక్రింద మఱి భిక్షుకులు నివసించని రేత్రి! మఱి నరసంచార మెఱుగని రేత్రి! మఱి సురాసురలు విహరించని రాత్రి!

వెళ్ళిపోయిన తిరిప కత్తెకు మాత్రం నిద్ర పట్టి ఏడిసిందా? వీధి వీధి మధుకర వృత్తిని తిరిగి అప్పటికప్పుడే "కలువ పువ్వులు" "పత్రి" "మామిడాకులు" అంటూ కేకలు వేసే అమ్మేవాళ్ల కేకల కులిక్కిపడి తప్పుకుంటూ—తెలుకు దిబుకు దిమ్మల్లో కొట్టి తీసిన మట్టి వినాయకుల్ని అసంఖ్యాకాల్ని కనుగొంటూ, ఎట్టకేలకు తనతావు చేరుకుంది. "అమ్మా! బిచ్చం! తండ్రీ బియ్యం! అప్పా! కాని! మామ్మగారూ! అంటి పండు!" అని అరవసాగింది ఆ వినాయకుడి గుడి వీధిని. వయసూ వొయ్యారం కొయ్యబొమ్మకైనా చూపించవచ్చును గాని ఒక టో రకం గొంతుక ఎలా రాగలదు? అది ఆమెకే వుంది! అయినప్పటికీ అతి నిరుపేదరాలు కావడం చేతను, అనభిజ్ఞ కావడంచేతను ఈ మహా ప్రపంచంలో ఒక అమావాస్య చీకటి లేకగా మెఱుగుపడిందే కాని మెఱుపు తీగలా మెఱసింది కాదు ఆమె! అవిగో కబోదు చూపులో—లో చూపు అందాం!— ఆ తిరిపకత్తె, కడాని జిగిలా, రతీజాని మలికిలా, ఆమని రతనపు గుళికలా, కోటి పారిజాతాల పరిమళింపులా విరిసిపోయింది తెల్లవారూను. "అది ఎత్తుకు తీసుకుపోయి ఆ దేవుడి గుడి వీధిని కూకుడుండ బెడతానంటే పోలేకపోయాను" అని ఒక పాలి ఏడుపు, వినాయకుడి గొప్ప బొజ్జ కొలవ శక్యంగాని మహోతుండం తలుచుకు ఒకపాలి నవ్వు ఆత్మలో ప్రదర్శించుకుంటూ ఆ కబోదు కల కాకుండా, కలత కాకుండా కడజాము కూడా ఆ రాత్రి గడిపాడు.

తెల్లారితే వినాయకుడి చవితి. వినాయకుడి పూజ! అర్చన! ఆరగింపు! హారతి!—ఓ! ఈ లోకంలో అసంతృప్తి మఱి వుండడానికి వీల్లేదు. ఆకలి మఱి వుండడానికి వీల్లేదు!

ఆ పట్నంలో ఒక సర్కసుకంపెనీకి చెందిన ఏనుగుల్లో, ఒక ఏనుగు, దానికి యజమాని సరిగా తిండి పెట్టకో, దానిని తిన్నగా చూడకో—ఏదో కారణంగా ఆ తెల తెలవారే సమయమప్పటికి విడి వస్తూదే రోడ్డే వచ్చి వచ్చి ఈ దిరిసెనచెట్ల గుంపుల మధ్య అడవిలో ఆగినట్టు ఆగింది. ఘీంకరించింది. కబోదు, ఆఘీంకారం వినబడిన్నీ లేనిదో అన్నట్టు ఊరుకొన్నాడు. సహజ చాపల్యం కొద్దీ తొండం ఊచింది. దాని గాలి పోకి కొంచెం అటిట్టు తప్పుకొన్నట్టు ఇంకా చెట్టుమొదటికీ ఎగబాకాడు. కబోదు. ఏనుగు పైకొమ్మల్ని అందుకుని కిందికి విడిచి పడేసింది నాలుగైదింటిని. ఎవడైనా చెట్టెక్కి కొమ్మలు నరుకుతున్నాడా అని కబోదు కొననేరనివాడైనా పైకి తలెత్తాడు కళ్లున్నవానికి మల్లే. వానికేమీ కనబడలేదు.



మఱొక్క నిమిషంలో చెట్టుమొదటినీ ఈ కబోదునూ కలేసి తన తుండాన్ని చుట్టుకొన్నదై ఏనుగు చెట్టు సమాంతంగా పెకలించి కబోదు కనబడనిరీతిగా చెట్టును వానిమీదకు కూల్చి, చెట్టుమీద తాను సర్కసు రంగస్థలంలో ముక్కాలిపీట

(23-వ పేజీ చూడండి)

# వినాయకుడి సంబరం

(13-వ పేజీ తరువాయి)

మీద కూర్చున్నట్టు కూర్చుంది; తొండం చాచుకుని నోరు తెఱచుకుని ఘీంకరిస్తూ.

అడుగున కబోదు ఊరికే ఏమీ తెలియక, చెట్టును తాను కౌగిలించుకుంటూవున్నానన్న ఇదికొద్దీ కొంతసేపు, చెట్టే తనను కౌగిలించుకుంటూ వున్నదన్న ఇదికొద్దీ కొంతసేపు, కొట్టుమిట్టాడి తుదకు, ఒకానొక దైవోపహతిగా స్పృహతప్పి ప్రాణాలు విడిచి, ఆ చెట్టుకొమ్మల క్రింద ఏనుగు క్రిందా కనబడకుండా అణగారిపోయాడు.

సర్కసు మేనేజరు వచ్చినీ ఏనుగును ఏమీ చేయలేక పోయినాడు. ఆరోజు వినాయకుడి చవితి కావడంచేతను, అ కూర్చున్న ఏనుగును ఎవరూ కూడా లేవనెత్తలేక పోయినారు. ఒక్కరూ అడుగున కబోదు బిచ్చగాడొకడు అణగారి మృతుడయ్యాడని తెలిసికోలేక పోయారు. బిచ్చగాండ్లు బిచ్చకత్తెలు తదితరు లందరూ వినాయకుడి గుడివీధికి పోయి బారులు తీరి అడుక్కుంటూ వుంటే యావత్తని ఆనాడుండిపోయారు.——చూచిన ప్రజలందఱూ, వచ్చిన జనమంతా, ఆ ఏనుగుకు బొట్లెట్టి, నోట్లోకి పళ్ళు ఉండ్రాళ్ళు అందిచ్చి, ప్రత్యక్ష విఘ్నేశ్వర స్వరూపం అని భజనలు చేశారు ఏనుగు తన సహజ చాపల్యం కొద్దీ, తొండాన్ని ఆడిస్తూ, అలాగే కూర్చుంది. తన అడుగున ఒక కబోదు బిచ్చగాడు మఱి అరవకుండా, అరయకుండా, మరణించిపోయి వున్నాడు అని అది ఎఱుగునో ఎఱుగదో? ఏమైతేం! అలాగే కూర్చుండిపోయింది! అపర వినాయకుడిలా!

కబోదుయొక్క మరణ వృత్తాంతం అవలోడనం కానివాళ్ళకు పైని వివరించిన కథాభాగం అంతా వినోదవంతమే కావచ్చు కాని కథ వ్రాస్తూవున్న నాకుమాత్రం మిక్కిలి విషాదవంతంగా తట్టెని—ఏమంటే ఆ ఏనుగుక్రింద మరణించిన ఒక కబోదుబిచ్చగాడు వుండివున్నాడని నాకు తెలుసు. అయితే నేనుమాత్రం ఏమి చేయగలను? కలంతో "పాపం! పాపం!" అని మఱి నాలుగు పంక్తులు వ్రాయగలను. అంతే. చనిపోయిన కబోదు బిచ్చగాణ్ణి కాని, కూలిపోయిన అదిరిసెనచెట్టును గాని తిరిగి బ్రతికించలేను. లోకంలో నిత్యమూ మరణిస్తూవున్న వ్యక్తులెలా అయితే పునర్జీవులు కారో అలాగే కథల్లో చనిపోయిన వాళ్ళున్నా! వాళ్ళున్నా మర్త్యులే!

సాయంకాలం ఆ వినాయకచవితి నాడు, కథ విని, అక్షింత లేసుకుని, చవితి చంద్రుణ్ణి చూసుకుంటూ తిరిపెకత్తె కబోదు బిచ్చగాని నిమిత్తార్థమై, నైవేద్యం పెట్టుకువచ్చినట్టు ఒక బుట్టలో ఎక్కడ తీసికొని రాగలిగిందో పది వుండ్రాళ్ళు వేసికొని— "ఓరి మాంవా!" అంటూ కేకేసుకుంటూ వచ్చింది. మాంవ లేడు సరిగదా మాంవ కూర్చునే మానూ లేదు. క్రిందా మీదా చూసింది. మీదను ఏనుగుంది. ఏనుగుక్రింద కూలిపోయిన చెట్టువుంది. చెట్టుక్రింద మరేముందో? ఆలా తొంగి చూసింది. ఇలా వంగి చూసింది. "మాంవా!" అని తిరిగి కేకేసింది. మాంవకు బదులు ఆకాశం ప్రతిధ్వనిగా "మాంవా!" అని తన కవల సోదరి అన్నట్టయింది. అదే ప్రత్యుత్తరమా? మఱి జాడలేదు జవాబు లేదు మాంవ మాయటీడయ్యాడా అని ఏనుగు పైపై కెగిసి ఎగిసి ఆ పసుచు చూచింది గాని, ఎవరూ కనిపించలేదు.

బుట్టెడు వుండ్రాళ్లు ఏనుగునోట్లో పోసి —"మాంవా! నీపని నేటితో ఇలా మట్టం అవుతుందని అని అనుకోలేదు నీవిలా మన్ను పాలవుతావని అనుకోలేదు." అంటూ శోకం తీయసాగింది. ఏనుగు బుట్టెడు వుండ్రాళ్ళు మేసేసి ఘీంకరించి లేచి చక్కాపోయింది సంజ వెన్నెల్లో.

కాని కబోదు బిచ్చగాని కళేబరంకోసం ఆకాడ పడిపోయిన చెట్టుయొక్క పసుగు లేక కొమ్మల క్రింద రెమ్మల క్రింద వెదుకే వారెవరు? తిరిపెకత్తె వొక్కర్తుకా ఒక గడియ ఆ ఆకు అలము తప్పించి తనకు తన "మాంవ" కనిపిస్తాడేమోనని అటుమటించి వెదుకుతూ అరచింది. కాని లాభం లేకపోయింది. ఏనుగు తోటి కూడా పోనైతినే అని అనుకుంది. కాని అది తనతో రానిచ్చేటట్టులేదే! అని రిచ్చపోయింది. "ఏనుగే మాంవ మాంవే ఏనుగు అయివుండాలి." అని అందటితోను ఆ కబోదు బిచ్చగాని మహాదాశయాన్ని వెల్లడి చేస్తూ ప్రతీ వినాయకుడి చవితికీ ఒక పెద్ద అట్ట వినాయకుణ్ణిచేసి అక్కడే—ఆ చెట్టు పడిపోయి కబోదు బిచ్చగాడు చనిపోయి, రెండూ కూడా కలగలపుగా తగలపెట్టబడ్డ ఆ ఖాళీ స్థలంలో ఉంచి, ఊత్తప్పడు ఆ అట్ట పొట్టలో తాను పండుకుని నిద్రిస్తూ కబ్బమప్పుడు "ఉండ్రాళ్లుండి మా వినాయకున"కంటూ అడుక్కుని ఆ అంగన అధిగమించింది.

దేవతారాధనలో ఒక దివ్యధామము తన కబ్బినట్టు సంతోషించింది. చెట్టునంటే, చెట్టునంటెట్టుకున్న మనిషినంటే, ఏనుగు రూపమూప కలిగింది కాని ఆ అట్ట వినాయకుడి పొట్ట కొక్కళ్లూ అణచలేకపోయారు. మణచలేకపోయారు.

క్రమంగా దాన్ని ప్రజలు సిమెంటు వినాయకునిగా తయారు చేశారు. దాని లోపల తిరిపెకత్తె వాసం చేసేలాగు ఖాళీ వుంచి వెనకాల ఒక దర్వాజా పెట్టేరు. ఎదురునుంచి ఉండ్రాళ్లు మెక్కేలా నోరు చూపించారు. ఈ వింత ఘంట్సరూపం కన్న కామధేనువా కారంకన్నా లోకానికి ఆశ్చర్యం గొల్పింది అందులోనూ తిరిపెకత్తె వెనక వెంపునుంచి వెలికివచ్చి, ముందుకు చేరి ప్రతీ వినాయకచవితి పండక్కి ఆ సిమెంటు వినాయకుడికి బొట్టెట్టి అందగిస్తూవుంటే లోకానికి చూడముచ్చటేసింది. ★


## వినపాముల శీతారామయ్యా అండ్ కో.,

పార్కు రోడ్డు :: విజయవాడ.

బ్రాంచీలు : ఒంగోలు - చీరాల - బాపట్ల - పొన్నూరు - తెనాలి - గుంటూరు - నర్సారావుపేట - మార్కాపురం - యేలూరు - రాజమండ్రి.

## మాసీ - హారీసు

పాడిపంటలు అభివృద్ధికి నిరాఘాటముగా పనిచేయుటకు

నమ్మదగిన ట్రాక్టర్లు :

శేల్సు - సర్వీసు గ్యారంటీ.

*Distributors of* : RALLIS INDIA LTD.,

*For* :

**Krishna, Guntur, East & West Godavary Dist.**